


అనగనగా ఒకవూరు. ఆ వూరు రామాపురం కావచ్చును. రంగాపురం కావచ్చును. రామక్రిష్ణపురం కావచ్చును. మీ వూరు కావచ్చును. మా వూరు కావచ్చును. ఆంధ్రదేశంలో ఏవూరయినా కావచ్చును.

ఆవూరి కంతకీ ఒకే ఒక రాజావారు (ప్రతి వూరిలోనూ రాజావారు ఒకరే వుంటారు. ప్రజలుమాత్రం చాలామంది వుంటారు) వారి పేరు పెదరాజా కావచ్చును. చినరాజా కావచ్చును. బుల్లి రాజా కావచ్చును.

రాజావారికి మూడు టెక్స్టయిలు మిల్లులు, ఆరు సినిమా థియేటర్లు వున్నాయి.

శ్రీవారికి ఆరు భవంతులు, ఎనిమిది బంగళాలు వున్నాయి.

రావణా బ్రహ్మవలె వారికి పది కుడి భుజాలు, పది ఎడమభుజాలు వున్నాయి. శ్రీవారికి శాసనసభలో సీటుంది. కాబినెట్‌లో చోటుంది. వారికి వెయ్యేకరాల మాగాణీ పొలం కూడా వుంది. ఆ పొలం దేవుని పేరుమీద వుంది.

(శ్రీవారి నిఘంటువులో
దేవాదాయం = ధర్మాదాయం)

రాజావారికి ఒకే ఒక పుత్రరత్నం వారి పేరు పెదబాబు కావచ్చును. చినబాబు కావచ్చును. బులిబాబు కావచ్చును. (ప్రస్తుతానికి, ఈ కథలో వారి పేరు కుమారరాజా)

కుమారరాజా వారికి చదువు లేదు. సంధ్య వార్చటం ఎలాగూ తెలీదు. పేకాట వారి హాబీ. రేసులాడటం వారి వృత్తి. తాగడం వారి ఊపిరి. తాగి, బూతులు మాట్లాడటం వారి కలవాటు. బూతులు

## సోషలిజం కథ

మాట్లాడకుండా తాగడం వారి పొరబాటు.


ఒకసారి కుమారరాజా వారికి అర్జెంటుగా, అరవై వేలు కావలసి వచ్చాయి.


# అనోలియమ్
## కోల్డ్ రబ్

జలుబులను దగ్గులను నివారించే మరొక అమోఘమైన శక్తి

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు

6 శక్తివంతమయిన ఔషధాలుకల అనోలియమ్ బాగా లోతుకి చొచ్చుకుపోయి గుణం ఇస్తుంది జలుబులు, దగ్గులు చప్పున చల్లగా తగ్గాలంటే అనోలియమ్! అనోలియమ్ తల్లి ప్రేమవలె చల్లనిది, అంత శక్తికలది. అనోలియమ్ ఎలా వాడవచ్చునో చూడండి:




రొమ్ము, వీపు, గొంతుక, ముక్కు పీటిమీదా, పీటిచుట్టూ అనోలియమ్ మర్దనా చెయ్యండి

తలమీద దుప్పటి కప్పుకుని అనోలియమ్ ఆవిరి పట్టండి

వేడిపీటి కాపడంతో జలుబు తారం మరింత త్వరగా తగ్గుతుంది

అనోలియమ్‌లోని ఔషధాలు బాగా లోతుకి చొచ్చుకుపోయి గుణం ఇస్తాయి




ఇప్పుడు సీసాలలో కూడా దొరుకుతోంది!

FDS AM 1819 TE

# అనోలియమ్

వెలకూడా సరసమయినదే!


తళ— తళమని మెరిసె బ్యూక్ కారులో శ్రీమాన్ కుమారరాజావారే స్వయంగా పల్లెటూరు వేంచేసి, వారి భృత్యుల్నీ శిస్తు వసూళ్ల జీతగాళ్నీ గజీతగాళ్నీ రైతుల పాలిటి కాలయముణ్ని పిలిపించుకున్నారు. ఇది కథ కనుక కథలో పాత్రలకు ఒక పేరు వుండితీరాలి. యిది పాఠకుల శాసనం. పేర్లు లేకుండా, కథలు రాస్తే మన తెలుగు పాఠకులు చదువరు. అందు కని గుమాస్తాను 'చిత్తం చిత్తం చిట్టి పంతు'లని పిలుద్దాం.)

చిట్టిపంతులు కుమారరాజా వారి ముందు చేతులు కట్టుకుని నిలబడ్డారు.

'ఏం మహాప్రభో... తమరే స్వయంగా వేంచేసారు? కాకితో కబురంపితే, తమ సముఖమందు వచ్చి వాలనా?' అన్నాడు చిట్టి పంతులు వినయంగా. వినయంగా వుండటం నేర్చుకోనివాడు గుమాస్తా పనికి పనికిరాడు. ఆంధ్రదేశపు యువకుల్లారా, ఈ వాక్యాన్ని అండర్ — లైన్‌చేసి మరీ చదువుకోండి.

'డబ్బు కావాలి' అన్నారు కుమారరాజా

'ఎంత మహాప్రభో'

'అరవై వేలు'

'అరవై వేలే ... ప్రస్తుతానికి అంత సొమ్ము మనదగ్గిర లేదు ... అనక దఖలు చేసుకుంటాను. ఈ ఏడాది శిస్తు వసూలు కాలేదు.'

'ఎందుకని?'

'పంటలు పండలేదు'

'ఎందుకు పండలేదు?'

'వర్షాలు తెగకురిసాయి. గట్లు తెగి పోయాయి. పొలాలన్నీ మునిగిపోయాయి. పంటలన్నీ పాడయిపోయాయి.'

వర్షాలు తెగకురుస్తున్న సమయంలో రాజావారు రేసుల నిమిత్తమై బెంగుళూరులో వేంచేసి యున్నారు. అందుకని, వారికి విషయాలేవీ తెలియవు.

'వర్షా లెందుకు కురిసాయి?!'

'మబ్బులు తెగముసిరాయి.'

'మబ్బులెందుకు ముసిరాయి'

'రాజావారు క్షమిస్తానంటే చెప్తాను.'

'సందేహమెందుకు? చెప్పు!' అని మందహాసం చేసారు కుమారరాజావారు.

'ఈ ఏడాది, దేశంలో రాజకీయ నాయకులు వేదికలెక్కి సోషలిజం గురించి ఒకటే వుపన్యాసాలిచ్చారు, ఈ వుపన్యాసా లన్నీ ఆవిరిగా మారి, ఆకాశంలో చేరి

మొబ్బులుగా ముసిరడంచేత అతిగా వానలు కురిసాయిట. ప్రజలంతా చెప్పుకుంటు న్నారు. సోషలిజం సంగతి సోషలిస్టు లెరుగు! ఈ వానల మూలంగా కరు వొచ్చింది. కాటక మొచ్చింది. వోటు ధర పదిరూపాయల నుంచి పాతిక రూపాయలకు పెరిగింది.

మరొక ధర పదివేల నుంచి పాతిక వేలకు పెరిగింది.

పెద్దపదవి వెల. లక్షరూపాయలనుంచి, అయిదు లక్షలరూపాయలకు పెరిగింది.'

కుమార రాజావారు తల వూయించారు. తల, వూయించారంటే, వారు ఆలో చిస్తున్నా రన్నమాట.

సోషలిజం వల్ల వానలు, వరదలు వస్తాయన్నమాట. ఈమాట ఎక్కడో విన్నట్లుందే! అనుకున్నారు కుమారరాజా వారు స్వగతంలో. గిరీశాలకేకాదు జమీం దారులకీ వుంటాయి స్వగతాలు.

'చిట్టి పంతులూ! సోషలిజం అంటే ఏమిటి?' అని ప్రశ్నించారు. కుమారరాజా వారు,

'బక్కవాణ్ణి నాకేం తెలుసు మహాప్రభో శాశ్వత శాసనసభ సభ్యులు, ప్రముఖ గాంధీ వాదీ, ఇందిరమ్మ పటానికి పూలదండలు వేసి నిత్య పారాయణ చేసే మహాభక్తులు అయిన ఆ యొక్క పెద్దరాజా వారికే తెలి యాలి సోషలిజం సంగతి 'వారినే అడిగి తెలుసుకోండి.' అన్నాడు చిట్టి పంతులు.

పెద్ద రాజావారిని దర్శించే నిమిత్తం, బ్లాక్ కారెక్కి శ్రీ మాన్ కుమార రాజా వారు తమ స్వస్థలం వేం చేసారు.

పెద్ద రాజావారు ఇందిరమ్మ దర్శ నార్థం న్యూఢిల్లీ వేంచేసి యున్నందున, కుమార రాజావారు, యథావిధిగా విందు భోజనంచేసి, మళ్లీ కారెక్కి, బ్రాందీ సేవన నిమిత్తమై పట్నం కేసి వెళ్లారు.

అయ్యా,

ఇదీ కథ.

పెద్ద రాజావారు, న్యూఢిల్లీలో ఇందిర కమ్మకేసి,

కుమారరాజావారు, పట్నంలో బ్రాందీ షాపుకేసి,

పరీక్షలు తప్పిన ఆంధ్ర యువకులు అధికారుల సంతకపు కార్యాలయాలకేసి,

పరీక్షలు పాసయిన నిరుద్యోగ యువకులు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసుకేసి,

తెనుగు పాఠకులు వారపత్రికల సీరి యల్ కథలకేసి,

ఈ కథ కంచికి!

ఈ వ్యాసానికి
ప్రస్తుతానికి
స్వస్తి —
(శ్రీ పురాణం శర్మకు అంకితం)

# తెలియక—చేసిన తప్పు



ధర్మపథం — బులుసు వేంకట రమణయ్య

మానవుడు తన జీవితంలో పొరపడడం, తప్పులు చెయ్యడం అనివార్యమైనది. తాను చేసే పని యేదీ తప్పని భావించడం మానవప్రకృతి కాదు. అది యితరులకు తప్పుగా తోస్తుంది. తన తప్పును ఒప్పు కొనడం కూడా ఉంటుంది. 'ఇది చెయ్యడం తప్పు' అని తెలిసినప్పటికీ—తనకు తెలియ కుండానే అది జరగడం కూడా సంభవమే! అలా తాను తెలియకుండా చేసిన తప్పుఫలం తాను అనుభవించక తప్పదు.

నృగుడు ఇక్ష్వాకువంశంలో పుట్టిన రాజు. ధర్మాత్ముడు. బ్రాహ్మణులకు గోవులను దానంచెయ్యడంలో పేరు పొందిన వాడు. ప్రతిదినం ఆయన ఎన్నో గోవులను దానంచేస్తూ ఉండేవాడు. అతనిమందలో లక్షలకొద్దీ ధేనువులు ఉంటాయి.

ఒకప్పుడు కశ్యపుడనే ఒక బ్రాహ్మణునికి దానంయిచ్చిన ఆవు ఎలాగో తప్పించుకొని, తిరిగి అతని ఆవులమందలో కలిసిపోయింది. లక్షలకొద్దీ ఉన్న గోవుల్లో ఈ విషయం ఎవరు కనిపెట్టగలరు? అలవాటుపడిన పశు పాలకులకే అది తెలియదు. రాజుగారికి ఎలా తెలుస్తుంది? తెలియడానికి ఏం అవకాశ మున్నది?

తర్వాత రాజు ఆ గోవునే మరొక బ్రాహ్మణునికి దానం యిచ్చాడు. ఆ గోవును అతడు తీసికొని పోతూ తన గోవును వెతుక్కుంటున్న కశ్య పునికి కనబడ్డాడు. కశ్యపుడు 'ఇది నా గోవు; దీన్ని దొంగిలించుకొని పోతు న్నావా?' అని గద్దించి అడిగాడు. 'రాజా గారు దీన్ని నాకు దానం ఇచ్చారు' అన్నా డతడు. ఇద్దరూ జగడం వేసుకుని రాజు దగ్గరికి వచ్చారు. 'ఇది నీగోవని నాకు తెలియదు. మందలో కలిసిపోయి ఉంటుంది. అందువల్ల ఇతనికి దానమిచ్చాను. నీకు ఎన్నిగోవులనయినా ఇస్తాను ఇతనితో జగడ మాడకు' అని రాజు కశ్యపునితో అన్నాడు. అదే కావాలన్నాడు కశ్యపుడు. అదే కావా లన్నాడు రెండో బ్రాహ్మణుడు. రాజు ఏం చెయ్యగలడు?

తన గోవును జాగ్రత్తగా చూచుకోక పోవడం కశ్యపుని తప్పు, అది మందలో కలిసిపోవడం గమనించక మళ్లీ మందలో చేర్చడం పశుపాలకుల తప్పు, నిజంగా రాజుతప్పు లేదు. అయితేనేం? క్రింది పని వాళ్లు తప్పు చేస్తే మాట వచ్చేది ఎవరికి? అధికారికే కదా! 'ఎందుకు గమనించలేదు?' అని ప్రభుత్వం అధికారినే అడుగుతుంది. అట్లే పశుపాలకులు చేసిన తప్పు రాజు తప్పుగానే భావించబడడంలో వింత లేదు.

ఈ రీతిని తాను తెలియక చేసిన తప్పు వల్ల పాపం సంభవించి, ఆ పాపఫలంగా ఉత్తముడయినా నృగమహారాజు ఊసర వెల్లిగా జన్మించవలసి వచ్చింది.

తెలియక చేసినా, తెలిసి చేసినా తప్పు తప్పే. దానివల్ల కలిగే ఫలితాన్ని ఎట్టి వాడయినా అనుభవించి తీరవలసిందే!